కర్నూలు । నంద్యాల
వార్త
21 ఫిబ్రవరి 2023 మంగళవారం పేజీలు 4

## నా గురుతుల్యుడి కాళ్లకు మ్రొక్కాను : ఈఓ లవన్న



శ్రీశైలంప్రాజెక్టు, పిబ్రవరి20, ప్రభాతవార్త : పెద్దిరెడ్డి రామచంద్రరెడ్డి నా యొక్క గురుతుల్యుడు కనుక ఆయనకు నేను కాళ్లకు మ్రొక్కుకున్నానని శ్రీశైలం దేవస్థానం ఈఓ ఎస్.లవన్న వ్యాక్యనించారు. సోమవారంనాడు సాయంకాలం పరిపాలన భవనంలో విలేఖర్ల సమావేశంలో మాట్లడుతూ అందరిలో శివుడు ఉన్నాడు అందరిని శివుని లాగా బావించడం జరుగుతుందని అన్నారు. హిందు మతంలో మాత్రుదేవోభవ, గురుదేవోభవ, పిత్రుదేవోభవ, తరువాత దైవం అని అన్నారు. అదే విధంగా జగద్గురు పీఠాదిపతికి కూడా ఎక్కడైతే నేను ఆహ్వానం పలికానో అక్కడే కాళ్లకు మొక్కుకొవడం జరిగిందన్నారు. ఈక్రమంలోనే పెద్దిరెడ్డి రామచ ంద్రరెడ్డిది నాది ఆయనది ఒకే ఊరు ఒకే మండలం ప్రక్కప్రక్క ఊరు అయన 76 సార్లు అయ్యప్ప మాల వేసుకోని సభరిమలైకి వెళ్లాడు అయన నాకు గురుతుల్యుడు కాబట్టి నేను ఆయనకు కాళ్లకు మ్రొకు న్నాని నేను తప్పు చేయలేదని అన్నారు. నేను ఆయనలో ఉన్నా శివునికి మ్రొక్కాను అన్నారు. నేను గర్భాలయంలో మ్రొక్కలేదు నేను వెలపల ఎస్‌కెడి గెట్ వద్ద మ్రొక్కానని వివరించారు. హిందూ సంఘాలకు చెప్తున్నా నా గురువుకు మ్రొక్కుకోవడం తప్పా ఎదుటి మనిషిలో శివుడిని చూడడం తప్పా అని వ్యాక్యనించారు. గతంలో కూడా ఇదే సమావేశ మందిరంలో హిందూ సంఘాల వారితో మాట్లడటం జరిగిందని ఇక్కడ జరిగే విషాయాలపై వివరిస్తే వారు మంచి చేస్తున్నారని అందరు నాకు పోగడ్తు ఇచ్చిపోయారన్నారు. స్వామి మహలింగ చక్రవర్తి మన దగ్గర శ్రీపర్వత, శ్రీస్వయంబు, శ్రీలింగ మహలింగ చక్రవర్తి అని చెప్పారు. ప్రతిరోజు స్వామివారిని అమ్మవారిని దర్శించుకోని నా యొక్క విధులను ప్రారంబించడం జరిగిందని అన్నారు. శ్రీమల్లికార్జునలింగమంటే విశ్వమంత ఉన్నాడని తెలిపారు. కాబట్టి దుష్ప్రచారం చేయవద్దని అన్నారు. దయచేసి క్షేత్రాన్ని అబాసుపాలు చేయవద్దని అన్నారు. హిందు సంఘాలకు ఎప్పుడైన ఆహ్వానం పలకడం జరుగుతుందని అన్నారు. ఉన్నాతాదికారుల సూచనలు పాటిస్తూ దర్శనాలును కట్టడి చేయడంతోనే రెండు చానళ్లు ఇవ్వన్ని రాద్ధంతం చేయడం జరుగుతుందని చెప్పారు. శివుడికి శివుడు మ్రొక్కుతే తప్పా అట్లా అంటే తప్పే. ఇలాకైలసంలో తిరుపతి కంటే మహపుణ్యక్షేత్రంగా అవుతుందని అన్నారు. అందరు క్షేత్రాబివృద్ధికి పాటు పడాలని కోరారు.

**ప్రముఖ శైవ క్షేత్రమైన మహానంది క్షేత్రం శివనామస్మరణతో మారుమోగింది. ఆలయ ప్రాంగణంలోని రథశాల వద్ద ముందుగా ఆలయ వేదపండితులు రవిశంకర్ అవధాని, ఆలయ చైర్మన్ కొమ్మా మహేశ్వర్‌రెడ్డి, ఆలయ ఇఓ చంద్రశేఖర్‌రెడ్డి, ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. రథశాల వద్ద ప్రత్యేక పూజా కార్యక్రమాలు అనంతరం రథోత్సవంలో స్వామి అమ్మవార్లను ప్రత్యేక అలంకరణ చేసి అశీనులు గావించి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. సోమవారం మాఘ బహుల అమవాస్య సాయంత్రం 4 గంటలకు పుష్ప అలంకర శోభతో దేదిద్యమానమైన భక్తుల శివపంచాక్షరీ, శబ్దహోరులతో వైభోపేతంగా శ్రీకామేశ్వరీదేవి సహిత మహానందీశ్వరస్వామి వార్ల మహారథోత్సవం కన్నులపండువగా కొనసాగింది.**

మహానంది, ఫిబ్రవరి 20, ప్రభాతవార్తః గజవాహన సేవ: శ్రీకామేశ్వరీదేవి సహిత మహానందీశ్వరస్వామివార్లు ఉదయం ప్రత్యేక పూజా కార్యక్రమాల అనంతరం గజవాహనంపై స్వామి అమ్మవార్లు దర్శనమిచ్చారు. ప్రత్యేక అలంకరణ అనంతరం స్వామి అమ్మవార్లు గజవాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. అనంతరం గ్రామోత్సవం నిర్వహించగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పుష్పోత్సవం: మహానంది క్షేత్రంలో శ్రీకామేశ్వరీదేవి అమ్మవార్లకు పుష్పోత్సవం గావించారు. స్వామి అమ్మవార్లకు ప్రత్యేకంగా అలంకరణ చేసి పుష్పపల్లకీపై అశీనులు గావించి పుష్పోత్సవం నిర్వహించారు. ఈకార్యక్రమంలో భక్తులు, దాతలు పాల్గొన్నారు. ముఖ్య అతిథులుగా నంద్యాల జిల్లా జడ్జి, నంద్యాల డిఎస్పీ మహేశ్వర్‌రెడ్డి, తహాశీల్దార్ జనార్ధన్‌శెట్టి మేళతాళాలతో రథోత్సవాన్ని అహ్వానించారు. అనంతరం రథాన్ని ముందుకు లాగి కదలించారు. మహానందిక్షేత్రంలోని మాడావీధుల గుండా స్వామివారి రథోత్సవం అశేషజనవాహిని మధ్య నిర్వహించారు. వేలాది మందిగా తరలివచ్చిన భక్తులతో మహానంది క్షేత్రం జనసంద్రంగా మారింది. ఈకార్యక్రమంలో పాలక మండలి సభ్యులు, ఆలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.




## మల్లన్నను దర్శించుకున్న గవర్నర్ దంపతులు..!

శ్రీశైలంప్రాజేక్టు, పిబ్రవరి20, ప్రభాతవార్త : ఏపి రాష్ట్ర గవర్నర్ విశ్వభూషన్ హరిచందన్ దంపతులు సోమవారం నాడు శ్రీశైలంకు శ్రీభ్రమరాంబ మల్లికార్జునస్వామివార్ల దర్శనార్థం శ్రీశైలంకు చేరుకున్నారు. ముందుగా ఉదయం 9.54 గంటలకు సున్నిపెంట హెలిప్యాడ్‌కు చేరుకున్నారు. రాష్ట్రా గవర్నర్ విశ్వభూషణ్ హరిచందన్‌కు నంద్యాల జిల్లా కలేక్టర్ డాక్టర్ మనజీర్ జిలాని సామూన్, జిల్లా ఎస్పి రఘువీర్‌రెడ్డి తదితరులు ఘనస్వాగతం పలికారు. అక్కడి నుండి రోడ్డుమార్గంన వాహనంలో శ్రీశైలం లోని భ్రమరాంబా అతిదిగృహం వద్ద కాసేపు సేదతీరిన అనంతరం శ్రీశైలభ్రమరాంబా మల్లికార్జునస్వామి వార్ల దర్శనార్థం ఆలయం వద్దకు చేరుకున్నారు. కాగా గంగధర మండపం వద్ద గవర్నర్‌కు, సతిమణి సుప్రభ హరిచందన్‌కు, కుమారుడు ప్రశంజిత్ హరిచందన్‌కు, కొడలు సరోజిని హరిచందన్‌కు మండలి ఆధ్యక్షులు రెడ్డివారిచక్రపాణిరెడ్డి, ఆలయ ఈఓ ఎస్.లవన్న, మండలి సభ్యులు, అర్చకస్వాములు, వేదపండితులు, ఆలయ రాజగోపురం వద్ద పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. గవర్నర్ వెంట నంధ్యాల జిల్లా సర్వోన్నతాదికారి డాక్టర్ మనజీర్ జిలాని సామూన్, జిల్లా ఏస్పీ రఘువీర్‌రెడ్డిలు ఉన్నారు. అనంతరం రత్నగర్భగణపతిస్వామి వారిని దర్శించుకోని హరతిని స్వీకరించారు. తదుపరి మల్లికార్జునస్వామివారిని దర్శించుకోని రుద్రాబిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. తదుపరి శ్రీభ్రమరాంబాదేవి అమ్మవారిని దర్శించుకోని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. అనంతరం గవర్నర్ కుటుంబానికి అర్చక స్వాములు, వేదపండింతులు, ఆశీర్వదించి తీర్థప్రసాదాలను అందించారు. తదుపరి శేషవస్త్రాలతో సత్కరించి లడ్డూప్రసాదాలను మరియు శ్రీస్వామిఅమ్మవార్ల చిత్రపటాన్ని ధర్మకర్తల మండలి ఆద్యక్షులు రెడ్డివారి చక్రపాణిరెడ్డి, దేవస్థానం ఈఓ లవన్నలు అందజేసారు. అనంతరం వారు శ్రీశైలం నుండి సుండిపెంట హెలిప్యాడ్‌కు చేరుకోని తిరుగు ప్రయానం అయ్యారు.





## బ్రహ్మోత్సవాలకు శాస్త్రోక్తంగా పూర్ణాహుతి

శ్రీశైలంప్రాజేక్టు, పిబ్రవరి20, ప్రభాతవార్త

శ్రీశైలం మహపుణ్యక్షేత్రంలో వైభవంగా సాగిన మహశివరాత్రి బ్రహ్మోత్సవాలలో పదవరోజైన సోమవారంనాడు ఉదయం శ్రీస్వామిఅమ్మవార్లకు విశేష పూజలు జరిగాయి. తరువాత శ్రీస్వామివారి యాగశాల యందు శ్రీచండీశ్వరస్వామికి ప్రత్యేక పూజాదికాలు జరిపించబడ్డాయి. రుద్రహోమం, చండీహోమం జరిపించబడ్డాయి. తరువాత యాగ పూర్ణహుతి, వసంతోత్సవం, అవబృధం, త్రిశూలస్నానం, కార్యక్రమాలు జరిపించబడ్డాయి. పూర్ణహుతి కార్యక్రమంలో శాస్త్రోక్తంగా నారికేళాలు, పలు సుగంద ద్రవ్యాలు, ముత్యం, పగడం, నూతన వస్త్రాలు మొదలైన ద్రవ్యాలను హోమగుండం లోకి ఆహుతిగా సమర్పించి యాగ కార్యక్ర మాన్ని పూర్తి చేయడం జరిగింది. అనంతరం జరిగిన వసంతోత్సవంలో ఆలయ ఆర్చకులు, వేదపండింతులు వసంతాన్ని (పసుపు సున్నం కలిపిన మంత్ర పూరితజలం) సమంత్రకంగా భక్తులపై ప్రోక్షించారు. తరువాత జరిగిన అవబృధస్నానంలో చండీశ్వరస్వామికి సరస్వీ పుష్కరిణీ వద్ద ఆగమశాస్త్రోక్తంగా స్నపన కార్యక్రమం నిర్వహించబడింది. చివరగా త్రిశూలస్నాన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ధర్మకర్తల మండలి ఆధ్యక్షులు రెడ్డివారి చక్రపాణిరెడ్డి, ఆలయ ఈఓ ఎస్.లవన్న, సభ్యులు మేరాజోత్ హనుమంత్ నాయక్, తన్నీరు ధర్మరాజు, కేతిరెడ్డి జగదీశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గోన్నారు.

**ద్వజావరోహణ:** ఈబ్రహ్మోత్సవాలలో బాగంగా సోమవారం నాడు సాయంకాలం ధ్వజావరోహణ కార్యక్రమం జరిపించబడింది. ఈ ధ్వజావరోహణ కార్యక్రమంలో ఉత్సవాల మొదటి రోజున బ్రహ్మోత్సవ ప్రారంభ సూచకంగా ఆలయ ప్రధాన ధ్వజస్తంభంపై ఆవిష్కరింపజేసిన ధ్వజపటం అవరోహణ చేయడం జరిగింది.

**సదస్యం-నాగవల్లి:** మహశివరాత్రి బ్రహ్మోత్సవాలలో భాగంగానే ఈ రోజు నిత్యకల్యాణమండపంలో సదస్యం మరియు నాగవల్లి కార్యక్రమాలు జరిపించబడ్డాయి. సదస్యం కార్యక్రమంలో వేదపండితులచే వేసస్వస్తి నిర్వహించడం జరిగింది. వేదస్వస్తిలో వేదపండింతులు చతుర్వేద పారాయణలతో, స్తోత్రాలతో శ్రీస్వామిఅమ్మవార్లను స్తుతించారు. ఆ తరువాత జరిగే నాగవల్లికార్యక్రమంలో మహశివరాత్రి రోజున కల్యాణోత్సవం జరిపించబడింది. శ్రీభ్రమరాంబాదేవి వారికి ఆగమశాస్త్రం సంప్రదాయం మేరకు మెట్టెలు, నల్లపూసలు సమర్పించబడుతాయి.



## ఆశా నిరాశల ఊగిసలాటలో ఎమ్మెల్సీ ఉలక్కి..!

### - నంద్యాల జిల్లాకు దక్కని ఎమ్మెల్సీ పదవి



నంద్యాల, ఫిబ్రవరి 20, ప్రభాతవార్తః రాష్ట్రంలో ఎమ్మెల్సీ ఎన్నికల హడావిడి ముగిసింది. రాష్ట్రంలో 18 ఎమ్మెల్సీ అభ్యర్థుల ప్రకటన సోమవారం ముగిసింది. దీంతో నంద్యాల జిల్లాలోని అశావహుల ఆశ నిరాశగా మారింది. నంద్యాల జిల్లా పరిధిలోని వైయస్‌ఆర్‌సీపీ కేంద్ర పాలకమండలి సభ్యులు మల్కిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, ఆళ్లగడ్డ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు ఇరిగెల రాంపుల్లారెడ్డి, అవుకుకు చెందిన చల్లా భగీరథరెడ్డి భార్య శ్రీలక్ష్మీ పేర్లు ప్రముఖంగా వినిపించాయి. ఏవరు ఉహించని రీతిలో కర్నూలు జిల్లాకు చెందిన వాల్మీకి వర్గానికి చెందిన అధోని నివాసి ఎ మధుసూధన్‌కు ఎమ్మెల్సీ దక్కడం ఉహించని పరిణామం. సామాజిక వర్గాల నేపధ్యంలో వీరు అందరు ఓసి కులానికి చెందడంతో నంద్యాల జిల్లాలో ఏవరికి ఎమ్మెల్సీ పదవి దక్కపోవడం కొంత నిరాశ, నిస్పృహాలతో ఉన్నట్లు తెలుసో ్తంది. జిల్లాలో ప్రతిపక్ష నేతగా ఉన్నప్పుడు ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి, నంద్యాల ఉప ఎన్నికల సందర్భంగా ఓ ముస్లిం వ్యక్తికి ఎమ్మెల్సీ ఇస్తానని ప్రకటించారు. ఆమేరకు నంద్యాల మార్కెట్‌యార్డు చైర్మన్‌గా ఉన్న ఇసాక్ బాషకు ఎమ్మెల్సీ పదవి కట్టబెట్టారు. మల్కిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి పార్టీ స్థాపించినప్పటి నుంచి వైసీపీలోనే కొనసాగుతూ ఒకానోక దశలో ఎమ్మెల్యే బరిలో నిలిచేందుకు రంగం సిద్ధం చేసుకొన్నారు. అనుకోని పరిస్థితుల వల్ల అనాడు టిడిపిలో ఉన్న శిల్పా మోహన్‌రెడ్డి తనయుడు రవిచంద్రకిశోర్‌రెడ్డిలు వైయస్‌ఆర్‌సీపీలో చేరడం ఎమ్మెల్యే టిక్కెట్‌కు రవికి ఇవ్వడంతో కలిసికట్టుగా గెలిపించాలని భవిష్యత్తులో న్యాయం చేస్తానని జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీ మేరకు అనాటి నుంచి ఈనాటి వరకు పార్టీలో క్రియాశీలకంగా కొనసాగుతున్నారు. పట్టణంలో ఎమ్మెల్యే రవికి, మల్కిరెడ్డికి కొన్ని సంఘటనలు జరిగిన నేపధ్యంలో అధిష్టానం ఇరువురిని పిలిచి రాజీచేసిన సంఘటనలున్నాయి. ఆళ్లగడ్డకు చెందిన ఇరిగెల రాంపుల్లారెడ్డి కూడ పార్టీలో క్రియాశీలకంగా వ్యవహిరించి 2019 అసెంబ్లీ ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థి గంగుల బిజేంద్రనాధ్‌రెడ్డి గెలుపుకు కృషిచేశారు. ఈయన కూడ ఎమ్మెల్సీ పదవి వస్తుందని ఆశతో ఉన్నాడు. అవుకుకు చెందిన చల్లా కుటుంబంలో ఒకరికి ఎమ్మెల్సీ పదవి వస్తుందని అందరు ఊహించారు. మాజీ ఎమ్మెల్యే చల్లా రామకృష్ణారెడ్డి చనిపోవడంతో ఆయన కుమారుడు చల్లా భగీరథరెడ్డికి ఎమ్మెల్సీ పదవి ఇచ్చారు. అనారోగ్యంతో భగీరథరెడ్డి మరణించడంతో ఆ కుటుంబంలో ఆయన భార్య శ్రీలక్ష్మీతో పాటు కుటుంబీకులు పోటీపడ్డారు. ఈకుటుంబంలో ఏవరికి ఎమ్మెల్సీ పదవి దక్కకపోవడంతో నిరాశతో ఉన్నట్లు వారి అనుచరులు పేర్కొంటున్నారు. నివురుగప్పిన నిప్పులా ఉన్న ఈ ఎమ్మెల్సీల ప్రకటన చివరికి ఏదారితీస్తుందోనని రాజకీయవర్గాలు విశ్లేషిస్తున్నాయి.

## ఎమ్మెల్సీ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించండి..

### : రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి ముఖేష్ కుమార్ మీనా సమీక్ష

కర్నూలు, ఫిబ్రవరి, 20, ప్రభాతవార్త : పట్టభద్ర, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణను పకడ్బందీగా నిర్వహించడంతో పాటు ఎటువంటి పొరపాట్లకు తావు లేకుండా నిర్వహించాలని జిల్లా కలెక్టర్లు మరియు జాయింట్ కలెక్టర్లకు రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి ముఖేష్ కుమార్ మీనా ఆదేశించారు. సోమవారం విజయవాడ ఎన్నికల ప్రధాన కార్యాలయం నుండి రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి ముఖేష్ కుమార్ మీనా జిల్లా కలెక్టర్లు మరియు జాయింట్ కలెక్టర్లతో ఎమ్మెల్సీ ఎన్నికలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఉ,యఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి ముఖేష్ కుమార్ మీనా మాట్లాడుతూ క్లెయిమ్స్ మరియు అబ్జెక్షన్లు వెంటనే పరిశీలించి ఓటర్ల జాబితాలో పొందుపరచాలన్నారు. ఓటర్ల జాబితాలో డూప్లికేషన్, అర్హత లేని వారిని వెంటనే తొలగించేలా చర్యలు తీసుకోవాలన్నారు. కౌంటింగ్ సెంటర్స్ ప్రతిపాదనలు, పోలింగ్ స్టేషన్ లోని బ్యాలెట్ బాక్సులు భద్రతా, బ్యాలెట్ పేపర్ ప్రింటింగ్ తదితర అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఉపాధ్యాయ నియోజికవర్గానికి సంబంధించి ఫామ్-7, పట్టభద్ర నియోజికవర్గానికి సంబంధించి ఫామ్-8 పెండింగ్ లేకుండా పూర్తి చేయాలన్నారు. కౌంటింగ్ సెంటర్స్ సంబంధించిన ప్రతిపాదనలు ఈ నెల 28వ తేదిలోపు పంపాలన్నారు. ఎన్నికలకు సంబంధించి ఎటువంటి ఫిర్యాదులు వచ్చిన 24 గంటలలోపు ఎన్నికల సంఘానికి తెలపాలన్నారు. అదే విధంగా పోలింగ్ స్టేషన్ ఏమైనా మార్పు ఉంటే వెంటనే తెలియజేయాలన్నారు. అనంతరం సంబంధిత జిల్లాల కలెక్టర్లు మరియు జాయింట్ కలెక్టర్లతో ఎన్నికల నిర్వహణపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. జిల్లాకు సంబంధించిన వివరాలు జిల్లా రెవెన్యూ అధికారి నాగేశ్వర రావు వివరిస్తూ క్లెయిమ్స్ మరియు అబ్జెక్షన్లు పెండింగ్ లేకుండా పూర్తి చేశాం అన్నారు. ఓటర్ల జాబితాలో డూప్లికేషన్, అర్హత లేని వారిని తొలగింపుకు చర్యలు తీసుకుంటున్నామని, బ్యాలెట్ బాక్సులు కూడా సిద్ధం చేసుకున్నామని, స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి డిస్ట్రిబ్యూషన్ సెంటర్స్, కౌంటింగ్ సెంటర్స్ ప్రతిపాదనలు సిద్ధం చేశామని రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి ముఖేష్ కుమార్ మీనా వివరించారు. వీడియో కాన్ఫరెన్స్ డిపిఓ నాగరాజు నాయుడు, గిరిజన సంక్షేమ శాఖ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీనివాసరావు, ఎన్నికల సూపరింటెండెంట్ మురళీ తదితరులు పాల్గొన్నారు.

## నామినేషన్‌లకు ముందుకు రాని స్థానిక సంస్థల అభ్యర్థులు

కర్నూలు, ఫిబ్రవరి, 20, ప్రభాతవార్త : ఆంధ్రప్రదేశ్ శాసన మండలి కర్నూలు జిల్లాలో స్థానిక సంస్థల నియోజకవర్గం ఎన్నికల కొరకు ఫిబ్రవరి 20 సోమవారం నాడు, ఒక్కరు కూడా నామినేషన్ వేయలేదని కర్నూలు రిటర్నింగ్ అధికారి మరియు జాయింట్ కలెక్టర్ ఎస్.రామ్ సుందర్ రెడ్డి తెలిపారు. కడప - అనంతపురం - కర్నూలు పట్టభద్రుల నియోజకవర్గ శాసన మండలి ఎన్నికలకు సోమవారం నాడు కర్నూలు జిల్లాకు చెందిన రాగిరి చంద్రప్ప, ఇండిపెండెంట్ అభ్యర్థి రామలిం గాయ పల్లి, తుగ్గలి మండలం, సల్కాపురం అమృత్ కుమార్, ఇండిపెండెంట్ అభ్యర్థి ఏపీహెచ్బీ కాలనీ, కల్లూరు ఇద్దరు అభ్యర్థులు నామినేషన్ వేశారు.

## వచ్చే ఎన్నికల్లో మళ్లీ విజయ ఢంకా మోగిస్తున్న వైకాపా..

- జగనన్న పథకాలకు తగ్గని ప్రజాధరణ
- రాష్ట్ర వైకాపా కార్యవర్గ సభ్యుడు సంధ్య విక్రమ్ కుమార్

కోడుమూరు, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త ః రాష్ట్రంలో అమలవుతున్న జగనన్న పథకాలకు ప్రజాధరణ తగ్గడం లేదని రాష్ట్ర వైకాపా కార్యవర్గ సభ్యుడు సంధ్య విక్రమ్ కుమార్ అన్నారు. ఈ ప్రజాధరణతోనే వచ్చే ఎన్నికల్లో మళ్లీ వైకాపా విజయ ఢంకా మోగించి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి పాలన సాగిస్తారని జోస్యం చెప్పారు. రాష్ట్రంలో అమలవుతున్న అమ్మవడి, ఆసర, చేయూత, వైఎస్ కళ్యాణ మస్తు, రైతు భరోసా, విద్యాదీవన వంటి పథకాలతో అన్ని వర్గాల ప్రజలకు ఎంతో ఉపాయోగాలిస్తున్నాయన్నారు. ఈ పథకాలపై తెలుగుదేశం పార్టీల నుంచి అనేక రకాలుగా విమర్శలు వస్తున్నా వీటిపై జగనన్న వాటిని తిప్పికొట్టి ఆ పథకాలను నిర్విరామంగా కొనసాగిస్తున్నారన్నారు.

ప్రజా సంక్షేమానికి బాటలు వేసిన జగనన్న ః వైకాపా ప్రభుత్వంలో ప్రజా సంక్షేమానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బాటలు వేశారని సంధ్య విక్రమ్ కుమార్ అన్నారు. గత 12 ఏళ్ల నుంచి నియోజకవర్గ వైకాపా ఇన్‌చార్జ్, కుడా చైర్మన్ కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి నేతృత్వంలో తాను వైకాపా పథకాలను ప్రజల ముందుకు తీసుకు వెళ్లి వాటి ఆవశ్యకతను గూర్చి వివరిస్తూ ప్రజలను చైతన్యవంతులను చేస్తున్నారు. ఇప్పటి వరకూ కూడా నియోజకవర్గంలోని కోడుమూరు, సి.బెళగల్, గూడూరు మండలాలలోని గ్రామాలలో విస్తృతంగా తిరుగూతూ వైకాపా పార్టీ మరింత పటిష్టవంతంగా చేసే దిశగా విక్రమ్ కుమార్ పర్యటిస్తున్నారు.







# పల్లెలకు తాగునీరు సరఫరా చేయు మోటార్లకు ఉచిత విద్యుత్ ఇప్పించండి



**కోవెలకుంట్ల,పిబ్రవరి 20,ప్రభాతవార్త :** పల్లెలు పచ్చగా ఉంటే దేశం బాగుటుందని ఊరికే మాటలు చెప్పడము కాదు అక్కడ ప్రజలకు తాగునీరు సరఫరా చేస్తున్న విద్యుత్ మోటార్లకు అగు కరెంటు బిల్లులకు బదులుగా ఉచిత కనెక్షన్ ఇవ్వాలంటు వెలగటూరు సర్పంచు యల్వి సుదాకరరెడ్డి ప్రతిపాదించగా యంపిపిభీమిరెడ్డి రమాదేవి దానిని తీర్మాణము చేసి పంపారు.సోమవారము ఉదయం 11గంటలకుమండల పరిషత్ కార్యాలయంలో యంపిపి భీమిరెడ్డి అద్యక్షతన కోవెలకుంట్ల మండల సర్వసభ్య సమావేశము నిర్వహించారు. ఈసందర్భముగా అజెండాను ప్రకారము సభ్యుల ప్రశ్నలకు అదికారులు వివరణ ఇవ్వాలని యంపిడిఓ మహమ్మద్‌దౌలా కోరారు. దీనితో విద్యుత్‌పై చర్చకు రాగా ఎఈ సుబ్రమణ్యం విద్యుత్‌పై సభ్యులకు వివరిస్తూ జగనన్న కాలనీలకు అన్ని విద్యుత్ లైను ఏర్పాటుతో పాటు వీది ద్వీపాలు కూడా ఏర్పాట్లు చేశారు. అలాగే నిర్మాణాలు పూర్తి అయిన ఇళ్లకు ఉచితంగా మీటర్లు అందిస్తామని చెప్పారు.అలాగే వ్యవసాయ రైతులకు ఉచిత విద్యుత్‌తో పాటు 200యూనిట్ల వరకు ఎస్సి, యస్‌టిలకు ఉచితంగా కరెంటు ఇస్తున్నామని చెబుతుండగా వెలగటూరు సర్పంచు యల్‌వి సుదాకరరెడ్డి కలుగ చేసుకుని మా గ్రామంలో ప్రవేటు వ్యక్తి మీనరల్‌వాటరు సీ ౦కు ప్రత్యేకంగా ట్రాన్సు ఫారం ఇవ్వాలని కోరారు.అలాగే మాది చాలా చిన్న పంచాయితీ అలాంటి పల్లె విద్యుత్ బకాయి రూ కోటి 50లక్షలు ఉందని చెప్పారు. అందుకే ప్రజలకు ప్రభుత్వాలు ఉచితంగా ఎన్నో పథకాలు అందిస్తున్నది కదా అలాంటి ప్రభుత్వం పల్లెల్లో ఉండే ప్రజలకు తాగునీరు అందించే మోటార్లకు ఉచితంగా కనెక్షన్ ఎందుకు ఇవ్వరని ప్రశ్నించారు. అందుకు మండల సభ దానిని తీర్మాణము చేస్తుందని యంపిని అమోదము ముద్ర వేసి ప్రభుత్వానికి నివేదిక పంపాలని కోరగా అందుకు యంపిపి భీమిరెడ్డి రమాదేవి అంగీకరించి అమోదము తెలిపారు. అనంతరము గృహనిర్మాణ శాఖపై చర్చకు రాగా సంబందిత అదికారి వివరిస్తుండగా బీమిరెడ్డి ప్రతాపరెడ్డి కలుగ చేసుకుని గత ప్రభుత్వం అంటే తెలుగు దేశం హయాములో బిజినవేముల గ్రామంలో అదికారు చేసిన తప్పిదమునకు ఒక కుటుంబమునకు నేటి్కి౨ పియంజేఈవైకింద మంజూరు ఇళ్లకు డబ్బులు రాలేదని ఇప్పుడు మంజూరు చేస్తారంటే అది ఇళ్లు కట్టుకున్నట్లు కంప్యుటరులో చూపిస్తుందని అమెకు మాత్రమే ఒక్క రూపాయల మాత్రమే బిల్లు పడిందని అన్నారు. అనంతరము ఉపాదిపై చర్చకుగా ఎపిఓ శ్రీవిద్య వివరిస్తుండగా భీమిరెడ్డి ప్రతాపరెడ్డి కలుగ చేసుకుని ఉపాది ఎక్కడో ఉన్న గుంతలు, కనిపించని వాటిలో,అలాగే కుంటలో పనులు చేయడము కంటే రైతులకు సందిందించిన పంట కాలువల్లో పనులు చేయించాలని కోరారు.లింగాల శేషిరెడ్డి మాట్లాడుతూ మాగ్రామంలో కాలువలు లేవు కాని ముళ్ల పొదులు తొలగించడానికి అవకాశము ఉందా అంటు ప్రశ్నించారు. అర్‌డబ్ల్యుయస్‌పై చర్చకు రాగా ఎఈ హరివివరిస్తుండగా గ్రామంలో జగనన్న కాలనీలో బోరేఉ వేశారు దానికి విద్యుత్ ఇచ్చారు కాని ఇంత వరకు మోగారు అమర్చలేదని ఎప్పుడు అమర్చుతారని నీరు లేక పోతే జగనన్న ఇల్లనిర్మాణము ఎలా సాగుతుందని భీమిరెడ్డి ప్రతాపరెడ్డి ప్రశ్నించారు. ఇలా అన్నిశాఖలపై చర్చ జరిగిన పిదప యంపిపి రమాదేవి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు తాగు నీరు అందించే మోటార్లకు ఉచిత విద్యుత్‌ను అందించాలని తీర్మాణము చేస్తున్నామని చెప్పారు.ఈకార్యక్రమంలో ఎఓ నిరంజన్, వైద్యాదికారి కృష్ణకుమారు,వెలుగు ఎపియంయ గురుస్వామి,సర్పంచులు యంపిటిసి తహశీలుదారు పుష్పకుమారి అదికారులు పాల్గొన్నారు.

## అయ్యప్ప గురు స్వామి కృత్రిమ కాలు శిష్యులు అర్థిక వితరణ

**కోవెలకుంట్ల,పిబ్రవరి 20,ప్రభాతవార్త :** పట్టణంలోని ఉన్న ఎంతో మంది అయ్యప్ప స్వామి భక్తులకు గురుస్వామిగా వ్యవహిరించ వ్యక్తికి కృత్రిమ కాలు కోసం అయ్యప్పభక్తులైన మాజీ మార్కెట్ యాడు చైర్మన గడ్డంనాగేవ్వరరెడ్డి, మాజీ యంపిటిసి గొల్లవెంకటేశ్వర్లు(చిట్టి)లు అర్థిక వితరణ చేశారు.కోవెలకుంట్ల పట్టణంలో ప్రతి ఏడాది చాలా మంది అయ్యప్ప మాలాదారణ చేస్తుంటారు అలాంటి వారికి గురుస్వామిగా వ్యవహిరించి సన్నా గురుస్వామి దయాబిటెక్ వ్యాది తీవ్రరూపము దాల్చి ఎడమ కాలును మోకాటి వరకు తీసి వేశారు .దీనితో అయన నడువలేని స్థితిలో ఉన్నారు. కదు పేద కుటుంబము కావడముతో కృత్రిమ కాలు కోసం తెచ్చుకునే స్తోమత లేక రెండు కట్టెలతో నడుస్తునా న్నరు . దీనితో సనా ఒన వద్ద మాలాదరణ చేయించుకున్న వారు అయిన గొల్ల.వెంకటేశ్వరు, మాజీ మార్కెట్ యాడు చైర్మన్ గడ్డంనాగేశ్వరరెడ్డిలు కలిసి రూ 20000వితరణ చేశారు.దీనితో సన్నా జయపూరు నుండి కృత్రిమ కాలు తెచ్చుకునేందుకు వారుఅవకాశము కల్పించారు.వీరికి గురుస్వామి కుటుంబము కృతజ్ఞతలు చెప్పారు.

## తారకరత్న మృతి బాధకరం

**ప్యాపిలి పిబ్రవరి20(ప్రభాతవార్త):** నందమూరి తారకరత్న మృతి బాధకరమని టిడిపి నాయకులు గోల్ల రామ్మోహన్, ఎర్రగుంట్ల వెంకటేశ్వరరెడ్డి, చిన్నసుంకయ్యలు అన్నారు. స్థానిక టిడిపి కార్యాలయంలో సోమవారం తారకరత్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న ఎన్నికలలో టిడిపి తరుపున పోటిచేయడానికి సిద్దపడిన తారకరత్న అకాల మరణం టిడిపికి తీరనిలోటని పేర్కొన్నారు. కుప్పంలో నారాలోకేష్ ప్రారంభించిన యువగళం పాదయాత్రలో పాల్గొని హఠాత్తుగా కుప్పకూలిన తారకరత్నబెంగుళూరులో చికిత్స పొందుతూ ఆకస్మికంగా మృతి చెందటం నందమూరి కుటుంబంలో విషాదాన్ని నింపిందని ఆవేధన వ్యక్తం చేశారు. తారకరత్న టిడిపి విజయానికి కృషి చేస్తామని ప్రకటించారని, రానున్న ఎన్నికలలో టిడిపిని గెలిపించి తారకరత్న చేసిన వాగ్ధానాన్ని నేరవేర్చాలని కోరారు. తారకరత్న కుటుంబానికి టిడిపి అండగా నిలుస్తుందని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు నాగేంద్ర, మల్లికార్జున, బ్యాంకు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## గుంటూరుకు కదులుతున్న వలసబండ్లు

**గోనెగండ్ల ఫిబ్రవరి 20 ప్రభాతవార్త :** గోనెగండ్ల మండల నుంచి గత 10 రోజులగా వలస కూలీలు గుంటూరు,హైదరాబాద్,బోంబాయి,రాజ ంపేట ప్రాందాలకు ఎక్కువ మంది వలస పోతున్నారు.సోమవారం మండల పరిధిలోని హెచ్ కైరవాడి,గోనెగండ్ల,ఆలువాల,కులుమాల,తదితరు గ్రామం నుంచి దాదాపు 50 కుటుంబాలు వలస బాట పట్టారు గ్రామాల్లోని ప ంట పొలాల్లో పనులు లేక పోవడంతో కూలీలు బతుకుజీవుడా అంటు పొట్ట చేతపట్టుకొని పట్టణ ప్రాంతాలకు వలసలు వెలుతున్నారు.ఉగాది పండుగకు గ్రామాలకు వస్తాం అని చెబుతూ వలస బండ్లు ఎక్కి వెలుతున్నారు.స్థానికంగా కూలీ పనులు లేవు బార్య పిల్లలు,తల్లిదండ్రులను వస్తులు ఉంచలేము.కావున గుంటూరు, హైదరాబాద్,రాజంపేట ప్రాంతాలకు వలస పోతున్నాం అంటు గోనెగండ్ల మండలం నుంచి ప్రతి గ్రామం నుంచి వందలాది మంది కూలీలు వలస బాట పట్టారు.గ్రామాల్లో అధికారులు సైతం ఉపాధి పనులు కల్పించడం లేదు. అరకొర పనులు కల్పించినప్పటికి కూలీ డబ్బులు గిట్టుబాటు కాకపోవడం,ఆవీ కూడా సకాలంలో చెల్లించక పోవడంతో ఇక గ్రామాల్లో లాభం లేదని వలసలు వెలుతున్నామని తెలిపారు.వలసలు నివారించాలంటు ఉపాధి పనులు అన్ని గ్రామాల్లో కల్పిస్తున్నాం అంటు అధికారులు ప్రకటనలు చేస్తున్నారే గాని అవి అమలుకునోచుకోవడం లేదనే విమర్శలు ఉన్నాయి.హెచ్ కైరవాడి గ్రామంతో పాటు గోనెగండ్ల,అలువాల, చిన్నమరివీదు,పెద్దనేలటూరు, కులుమాల,బైలుప్పల,అగ్రహారం,గ్రామాలతోపాటు అన్ని గ్రామాల నుంచి వలసలు వెలుతున్నారు.శివరాత్రి పండుగ, ఉరుసులు జాతరలు పూర్తి కావడంతో చాల గ్రామాల్లో బీసీ,ఎస్సీ కాలనీల్లో ఎక్కువ మంది వలసబాట పట్టారు.

## వైసీపిలోనే వడ్డెరులకు రాజకీయప్రాధాన్యత

**పాములపాడు,ఫిబ్రవరి20,ప్రభాతవార్త :** వైసిపి ప్రభుత్వంలోనే వడ్డెర సామాజికవర్గానికి రాజకీయ ప్రాధాన్యత కల్పించారని ఏపి వడ్డెర కార్పోరేషన్ డైరెక్టర్ ఒర్సు రామసుబ్బయ్య అన్నారు.సోమవారం పాములపాడులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.గుంటూరు మిర్చియార్డ్ చైర్మన్, మాజీ డిఐజి చంద్రగిరి ఏసురత్నంకు ఎంఎల్‌ఏ కోటాలో ఎంఎల్‌సి పదవి కేటాయించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.రాష్ట్ర చరిత్రలోనే ఏరాజకీయపార్టీ వడ్డెరులను చట్టసభల్లోకి తీసుకోలేదని రాష్ట్రముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి వడ్డెరులను గుర్తించి ఎంఎల్‌సి పదవి కేటాయించినందున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.వడ్డెరులను గుర్తించిన ఏకైక రాజకీయపార్టీ వైసిపియేనని పేర్కొన్నారు.వైసిపి ప్రభుత్వంలోనే వడ్డెరులకు సముచిత న్యాయం జరిగిందని అన్నారు.టిడిపిలో వడ్డెరులకు ఒరిగింది ఏమిలేదని విమర్శించారు.నందికొట్కూరు నియోజకవర్గ శాసనసభ్యులు తొగురు ఆర్థర్‌కు అత్యంత్య సన్నిహితుడు చంద్రగిరి ఏసురత్నంకు ఎంఎల్‌సి పదవి వరించడం వడ్డెర సామాజిక వర్గానికే న్యాయం జరిగిందని స్పష్టం చేశారు.బిసిలకు అన్నివిధాలుగా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అండగా నిలుస్తున్నారని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో వైసీపిదే విజయమని పేర్కొన్నారు.ఈసమావేశంలో మండల కో-ఆప్టెడ్ మెంబర్ ముర్తుజాఅలి,వైసీపి నాయకులు శివలింగం,పియంసి చైర్మన్ షేక్‌షావలి,జంబులయ్య,సుంకన్న,మగ్బుల్‌బాష తదితరులు పాల్గొన్నారు.

## భూకంపం బాధితులకు ఆర్థిక సాయం

**కౌతాళం, ఫిబ్రవరి20, ప్రభాతవార్త ;** భారీ భూకంపం వల్ల సర్వం కోల్పోయిన టర్కీ, సిరియా దేశాల భూకంప బాధితులకు కౌతాళం మండల ఆవాజ్కమిటీ వారు ఆర్థిక సాయాన్ని సోమవారం అందజేశారు. భూకంప బాధితుల సహాయార్థం మండల ఆవాజ కమిటీ ఆధ్వర్యంలో ముస్లీం మైనార్టీ నాయకులు మండలంలోని ఆయా మసీదుల్లో విరాళాలను సేకరించారు. కౌతాళంలోని జామియా మజీద్, మదీనా మజీద్, ఆక్సా మజీద్, మజీద్‌లలో రూ.11,500 రాగా కుంటనహాల్‌లోని రెండు మసీదుల ద్వారా రూ.11,500 రాగా, బదినేహాల్ మసీదు నుంచి రూ.4300, గుడికంబాలి గ్రామ మసీదు నుంచి రూ.4470, హాల్వి గ్రామం నుంచి రూ.2500, నదిచాగిలో గ్రామ మసీదు నుంచి రూ.5300, చూడి గ్రామ మసీదు నుంచి రూ.2 వేలు, కామవరం గ్రామ మసీదు నుంచి రూ.1500, అలాగే ఆదోని మండలం పెద్దతుంబళం గ్రామంలోని మూడు మసీదుల నుంచి రూ.9 వేలు మొత్తం రూ.52,120 విరాళాలు సేకరించి సోమవారం ఆవాజ్ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు సుభాన్‌కు విరాళాల మొత్తాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సుభాన్ మాట్లాడుతూ మానవతా దృక్పథంతో భూకంప బాధితులకు ఆర్థిక సాయం అందించిన కౌతాళ: మండలవాసులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఇలాంటి సహాయ కార్యక్రమాలకు ముందుకొచ్చి తమవంతుగా అందరితో మాట్లాడి విరాళాలు సేకరించేలా కృషి చేసిన మండల మరియు కౌతాళం టౌన్ కమిటీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ విరాళాల మొత్తాన్ని సునేల్ అంబాసదూర్, తుర్కిస్ ఎంబస్సీ 50-ఎన్ న్యాయ మార్గ చనక్యాయపురి, న్యూ డిల్లీలోని ఫోన్ నంబర్ 01126889053కు సాయం అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఆవాజ్ కమిటీ నాయకులు టైలర్‌బాషా, షేక్షావలి, మహబూబ్, హాల్వి హుసేన్‌బాషా, రఫిక్, మండల కమిటీ అధ్యక్షుడు బాషా, కౌతాళం టౌన్ అధ్యక్షుడు మహబూబ్‌బాషా, నాయకులు ఇద్రూస్, గౌస్‌పీర్, మహబూబ్, ఇస్మాయిల్, యాసిన్, మండల గౌరవాధ్యక్షుడు ఇసాక్, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

## పెండింగ్ విద్యుత్ బకాయిలను తక్షణమే చెల్లించాలి

**కౌతాళం, ఫిబ్రవరి20, ప్రభాతవార్త ;** పెండింగ్ విద్యుత్ బకాయిలను తక్షణమే చెల్లించాలని విద్యుత్‌శాఖ ఏడీఈ పురుషోత్తం లబ్ధిదారులకు సూచించారు. ఈ మేరకు సోమవారం ఆయన కౌతాళం మండలంలోని చుట్టుపక్కల గ్రామాల్లో సోమవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఎరిగేరి, కౌతాళళ, బంటకుంట, సులేకేరి, కాత్రికి గ్రామాల్లో ప్రతి ఇంటికి తిరుగుతూ డీటీ కేస్ చెక్ రీడింగ్ టెప్ప్ కేసు రాయడం జరిగింది. మీటర్లఓ ఉన్న అధిక లోడ్ ను తనిఖీ చేయడం జరిగిందన్నారు. ప్రజలు విద్యుత్‌ను పొదుపుగా వాడుకోవాలని సూచించారు. అలాగే ప్రతిఒయక్క వినియోగదారుడు మొండి బకాయిలు చెల్లించాలన్నారు. లేనిపక్షంలో వారి ఇంటి కనెక్షన్ తొలగించబడుతుందన్ననరు. విద్యుత్‌శాఖ సిబ్బంది కరీంబాషా, రాజేష్, యల్లప్పగౌడ్, శేఖర్, హరేంద్ర పాల్గొన్నారు.

## పంచాయతీరాజ్ ఉద్యోగికి అరుదైన గౌరవం..

**కర్నూలు జిల్లా పరిషత్, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త :** పంచాయతీ రాజ్ ఉద్యోగి గుర్రాల శ్రీనివాస్‌కు అరుదైన గౌవరం దక్కింది. ఆయన సేవలకు గాను ఇండియా ఐకాన్ నేషనల్ అర్డుకు లభించింది. విస్డం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇండియన్ ఐకాన్ నేషనల్ అవార్డు 2023లో వివిధ రంగాల నుంచి ఎంపిక చేసి వారిని సన్మానించి షీల్డ్, సర్టిఫికెట్ అందజేశారు. సోమవారం హైదరాబాద్ రవీంద్ర భారతి వేదికగా ఈ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో విస్డం చారిటబుల్ ట్రస్టు చైర్మన్ అనుమాండ్ల నాగరాజు, సభాధ్యక్షులు టి.వి. అశోక్ కుమార్ ముఖ్య అతిథులుగా డాక్టర్ అనితా మోహన్ దాస్, శ్రీమతి మంజుల గౌర్, డాక్టర్ హనుమంతరావు, దాసి శివదేవ్, ప్రముఖ గాయకులు ప్రణయ్ కుమార్, శేషు భారతి, డాక్టర్ పగిడిపాటి రాజు, ట్రస్టు సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ జి.శ్రీనివాసులు చేసేది చిన్న ఉద్యోగమైనా తన జీవించిన కుటుంబాలైన సఫాయి కర్మచార్యుల (పారిశుధ్య కార్మికులు) సంక్షేమం కోసం గల్లీ నుంచి ఢిల్లీ వరకు కృషి చేస్తూ కష్ట పడుతూ అటు ఉద్యోగం.. ఇటు సమాజ సేవ చేస్తున్నారన్నారు. ఆన్‌లైన్‌లో తన ప్రొఫైల్ మొత్తాన్ని చూసి అతనికి ఈ అవార్డు ఇవ్వాలని ట్రస్టు సభ్యులుగా ఎంపిక చేశారన్నారు.అవార్డు గ్రహీత మాట్లాడుతూ ఈ అవార్డు తన బాధ్యతను మరింత పెంచిందన్నారు. అన్నం తినిపించిన చేతులు చీపుర్లు పట్టకూడదని వారికి బంగారు భవిష్యత్ ఇవ్వాలని వారి తల రాతలు మార్చాలనే ఉద్దేశ్యంతో పని చేస్తున్నట్లు చెప్పారు. సొంత ఖర్చులతో అన్ని రాష్ట్రాలు దాటుకుని ఢిల్లీ వరకు చేరి ఇప్పటికే ఎన్నో చేశానన్నారు. ఈ సందర్భంగా విస్డం చారిటబుల్ ట్రస్టు, ఏఎన్ఎస్ 24 టివి వారికి కృతజ్ఞతలు తెలిపారు.

## సమస్యలపై పోరాడే వారిని గెలిపించండి



**నంద్యాల హాస్పటల్, ఫిబ్రవరి 20, ప్రభాతవార్తః** ఉపాధ్యాయుల పట్టభద్రుల సమస్యలపై పోరాడి సాధించేవారినే గెలిపించాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బాబాఫక్రుద్దీన్ మండల కార్యదర్శి సుబ్బరాయుడు, ఇన్సాఫ్‌నాయకులు మధు, బాషలు పిలుపునిచ్చారు. మార్చినెల 13న జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఉపాధ్యాయుల అభ్యర్థి కత్తినరసింహారెడ్డి, పట్టభద్రుల అభ్యర్థి పోతుల నాగరాజు మొదటి ప్రాధాన్యత ఓటువేసి గెలిపించాలని కోరారు. ఈఎన్నికలు మేధావుల ఆత్మగౌరవానికి ప్రతీక అని అవినీతి అక్రమాలకు పాల్పడే వారిని ఓడించే బాధ్యత ఉపాధ్యాయులపై, పట్టభద్రులపై ఉందన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికలు వామపక్ష భావజాలానికి అధికారపక్ష అంహాకారానికి మధ్య జరుగుతున్న పోరాటమన్నారు. మేధావులు, పట్టభద్రులు ఉపాధ్యాయులు అలోచించి ఓటువేయాలని విజ్ఞప్తి చేశారు.

## టిడిపిలో చేరిన లారీ ఓనర్స్ అసోసియేషన్ నాయకులు



**కర్నూలు న్యూసిటీ, ఫిబ్రవరి 20, ప్రభాతవార్తః** కర్నూలులోని లారీ ఓనర్స్ అసోసియేషన్ నాయకులు తెలుగుదేశం పార్టీలో చేరారు. కర్నూలు టిడిపి ఇన్‌చార్జ్ టిజి భరత్ సమక్షంలో వీరు టిడిపి పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. టిజి భరత్ వీరికి కండువా కప్పి పార్టీలోకి అహ్వానించారు. ఈసందర్భంగా నేతలతో టిజి భరత్ మాట్లాడుతూ కర్నూలు తెలుగుదేశం పార్టీని బలోపేతం చేసేందుకు కష్టపడాలన్నారు. తాను కర్నూలును అభివృద్ధి చేసేందుకు రాజకీయాల్లోకి వస్తున్నట్లు చెప్పారు. తనకు ఒక్క అవకాశం ఇచ్చి గెలిపిస్తే కర్నూలకు పరిశ్రమలు తీసుకువచ్చి ఇక్కడి ప్రజలకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తానని చెప్పారు. లారీ ఓనర్స్ అసోసియేషన్ నేతలు నూరు అహమ్మద్, ఆంజాద్, యూనుస్, రమేష్, అధ్వర్యంలో నేతలు టిడిపిలో చేరారు. కార్యక్రమంలో లారీ ఓనర్ ్స అసోసియేషన్ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## యాగంటి ఉమామహేశ్వర్లను దర్శించుకున్న వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుండం శేషిరెడ్డి



**బనగానపల్లె, ఫి బ్రవరి20, ప్ర భాత వార్త:** వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుండం శేషిరెడ్డి సోమవారం యాగంటి శ్రీ ఉమామహేశ్వరస్వామివార్లను దర్శించుకున్నారు.గుండం శేషిరెడ్డి ఆలయం వద్దకు చేరుకోగానే ఆలయ ఈవో బి.చంద్రశేఖర్‌రెడ్డి ఆయనకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు.గుండం శేషిరెడ్డి శ్రీ ఉమామహేశ్వర్లకు అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు.అర్చకులు తీర్థప్రసాదాలు అందజేసి వేద ఆశీర్వచనం చేశారు.అనంతరం ఆలయ ఈవో బి.చంద్రశేఖర్‌రెడ్డి గుండం శేషిరెడ్డిని ఆలయ మర్యాదలతో సత్కరించారు.యాగంటిపల్లె శివరామిరెడ్డి,వడ్డె వెంకటేష్,తెలుగు వెంకట గురువయ్య, రాంబాబు, శ్రీకాంత్,మధు తదితరులు పాల్గొన్నారు.

## ఈద్గా నిర్మాణానికి భూమిపూజ

**మాధవరం(మంత్రాలయం),ఫిబ్రవరి 20,ప్రభాతవార్త:** మండల పరిధిలోని మాధవరం గ్రామంలో నూతన ఈద్గా నిర్మాణానికి ముస్లిం మైనార్టీ మత పెద్దలుసోమవారం భూమిపూజ చేశారు.గ్రామంలోని ఆదోని రోడ్డులో ఉన్న పాత ఈద్గాను తొలగించి ఆ స్థలంలో నూతన ఈద్గా నిరాణానికి జామియా మసీదుపెద్దలు,మైనార్టీ ప్రెసిడెంట్ ఆలంభాష ఆధ్వర్యంలో భూమిపూజ చేశారు.త్వరలోనే ఈద్గా నిర్మాణ ం పూర్తిచేసి అందుబాటులోకి తీసుకువస్తామని మైనార్టీ నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు రాఘవేం ద్రరెడ్డి, ఫారూక్,ఖాజ,ట్రాక్టర్ ఖాజ,రవూఫ్ తదితరులు పాల్గొన్నారు.

## పట్టణంలో అంబేద్కర్ భవన్ ఏర్పాటు చేయాలి

**నందికొట్కూరు,ఫిబ్రవరి 20,ప్రభాతవార్త:** నందికొట్కూరులో భారత రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్.అంబేద్కర్ పేరు మీద అంబేద్కర్ భవన్‌ను ఏర్పాటు చేయాలని మాల మహానాడు నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం తాలుకా అధ్యక్షులు నగేష్ ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు రాబోయే మున్సిపల్ సర్వసభ్య సమావేశంలో స్థలం కేటాయించి ప్రభుత్వ నిధులతో అంబేద్కర్ భవన్ నిర్మించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు రవికుమార్, కౌన్సిలర్ లాలుప్రసాద్,రమేష్, బ్రహ్మయ్య, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు యాగంటి దీక్షల విరమణ

**బనగానపల్లె,ఫిబ్రవరి20,ప్రభాతవార్త:** యాగంటి శ్రీ ఉమామహేశ్వరస్వామి దీక్షలు స్వీకరించిన భక్తులు ఈనెల 21వ తేది మంగళవారం వారి దీక్షల విరమణ చేయనున్నట్లు ఆలయ ఈవో బి.చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు.టీటీడీ పాలక మండలి సభ్యులు,పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి దీక్షల విరమణకు యాగంటికి రానున్నారు.ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి పాతపాడు వద్ద ఇరుముడిని ధరించి కాలినడకన యాగంటి క్షే త్రానికి చేరుకోనున్నారు.వివిధ ప్రాంతాల్లో దీక్షలు స్వీకరించిన భక్తులు యాగంటి వరకు వాహనాల్లో చేరుకుని అక్కడి నుండి కాలినడకన స్వామి సన్నిధికి రావాల్సి ఉంటుంది.ఇందుకు ఆలయ ఈవో చంద్రశేఖర్‌రెడ్డి,ఆలయ చైర్మన్ తోట బుచ్చిరెడ్డిలు ఆలయం వద్ద తగు ఏర్పాట్లు చేశారు.దీక్షల విరమణ సందర్భంగా హోమ,పూర్ణహుతి కార్యక్రమం కూడా నిర్వహించనున్నట్లు వారు తెలిపారు.మంగళవారం సాయంత్రం 4గంటలకు నాగవల్లి,వసంతోత్స వం,తెప్పోత్స వం కార్యక్రమాలతో మహాశివరాత్రి ఉత్స వాలు ముగుస్తాయని,ధ్వజారోహణం కూడా జరుగుతుందని ఈవో,చైర్మన్‌లు తెలిపారు.

## నేడు, రేపు జిల్లాలో పర్యటించనున్న ప్రెస్ అకాడమి చైర్మన్

**-22వ తేదిన జర్నలిస్టులతో సెమినార్ నిర్వహణ**

నంద్యాల, ఫిబ్రవరి 20, ప్రభాతవార్తః నంద్యాల జిల్లాలో ఈనెల 21,22 తేదిల్లో ఆంధ్రప్రదేశ్ ప్రెస్ అకాడమి చైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు పర్యటించనున్నారని ప్రెస్ అకాడమి సె క్రెటరీ బాలగంగాధర్ తిలక్ సోమవారం తెలిపారు. ఈనెల 21వ తేది మధ్యాహ్నం 3 గంటలకు నంద్యాల్లోని రామకృష్ణ పిజి కళాశాల గేస్ట్‌హౌస్‌కు చేరుకుంటారు. 3.30 గంటలకు అక్కడి నుంచి బయలుదేరి మహానంది పుణ్యక్షేత్రానికి చేరుకొని స్వామి అమ్మవార్లను దర్శించుకోనున్నారు. తిరిగి సాయంత్రం 5 గంటలకు గేస్ట్‌హౌస్ చేరుకొని సీనియర్ జర్నలిస్టులతో ముఖాముఖీ కార్యక్రమంలో పాల్గొంటారు. 22వ తేది ఉదయం 10 గంటలకు ఎస్‌బిఐ కాలనీలోని రామకృష్ణ డిగ్రీ, పిజి కళాశాల్లో జర్నలిజం, మాస్ కమ్యూనికేషన్‌పై కార్యక్రమంలో ఆయన పాల్గొంటారు. జర్నలిజంలో ప్రాథమిక సూత్రాలు, ఏపీ అభివృద్దిలో మీడియాపాత్రపై సెమినార్ నిర్వహించనునా న్నరు. ఈసెమినార్‌లో గురురాఘవేంద్ర అధిపతి దస్తగిరిరెడ్డి, రామకృష్ణ డిగ్రీ, పిజి కళాశాలల అధినేత డా.రామకృష్ణారెడ్డి పాల్గొంటారని ప్రెస్ సెక్రెటరీ తెలిపారు. అందరు సమావేశానికి హాజరుకావాలని కోరారు.

## మూగజీవాలకు గ్రాసంగా ఉల్లి పంట



**గోనెగండ్ల ఫిబ్రవరి 20 ప్రభాతవార్త :** ఉల్లి పంటకు గిట్టు బాటు ధర లభించక పోవడంతో ఉల్లి రైతులు పండించిన పంటను గ్రాసంగా మూగజీవాలకు వదులుతున్నారు.క్వింటం ఉల్లి ధర రూ.400 నుంచి రూ.500 పలకడంతో రైతులు చేసేది లేక గ్రాసంగా వదిలి వేశారు.గోనెగండ్లకు చెందిన కారుమంచి షేక్ అహమ్మద్ అనే రైతు 16 ఎకారాల్లో ఉల్లి పంటను సాగు చేశాడు.ఒక్కొక్క ఎకరంకు రూ.60వేలు పెట్టబడి ప్రకారం దాదాపు రూ.9.60 లక్షలు పెట్టాడు.అయితే తీర పంట చేతికి అందిన సమయానికి క్వింటం ధర రూ.400 నుంచి రూ.500 పలుకుతుండటంతో పంటను కోసిన కూలీలు కూడా గిట్టుబాటు కాదని తలచి తాను పండించిన 16 ఎకరాల్లోని ఉల్లిని సోమవారం మూగజీవాలకు గ్రాసంగా వదిలాడు ఉల్లి రైతుల కష్టాలు అన్ని ఇన్ని కావు

## రైతులకు మేలు చేయు మిత్రపురుగులను రక్షించి భూసారాన్ని పెంచండి



క్రిష్టిపాడు(కోవెలకుంట్ల) పిబ్రవరి 20,ప్రభాతవార్త

రైతులకు పంటలు సాగు చేసినప్పుడు మేలు చేయు మిత్ర పురుగులను రక్షించుకుని భూసారాన్ని పరిరక్షంచుకోవాలని ఎఓ శ్రీకృష్ణ సూచించారు.పొలం బడి కార్యక్రమంలో బాగంగా దోర్నిపాడు మండలంలోని క్రిష్టిపాడు గ్రామంలలో సర్పంచు శివరామిరెడ్డి అద్యక్షన ఏర్పాట్లు చేసిన పొలం బడి కార్యక్రమంలో పలు సైచనలు చేశారు.ముఖ్యంగా రైతులు సేంద్రీయ ఎరువులను వాడాలని చెప్పారు. నిత్యము అదికముగా రసాయనిక ఎరువులు వాడటము వల్ల ఈఏడాది శనగ పంటకు విపరీతమైన వైరస్ సోకిందని చెప్పారు.భూమిలో ఉన్న మిత్ర పురుగులు బ్రకాలంటే రైతులు సశ్యరక్షణ చర్చలు చేపట్టి సేంద్రీయ ఎరువులను వాడాలని చెప్పారు.

## తారకరత్నకు అభిమానుల నివాళులు



**మాధవరం(మంత్రాలయం),ఫిబ్రవరి 20,ప్రభాతవార్త:** మండల పరిధిలోని మాధవరం గ్రామంలో గుండెపోటుతో మృతి చెందిన సినీ హీరో తారకరత్నకు అభిమానులు సోమవారం నివాళులర్పించారు.అభిమాన సంఘం నాయకులు ఉరుకుంద, శంకరప్ప,మాభాష ఆధ్వర్యంలో ముందుగా తారకరత్న చిత్రపటానికిపూలమాల వేసి నివాళులర్పించారు.తారకరత్న అకాల మరణం చెందడం బాధాకరమని వారు అన్నారు.వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. భగవంతుడు వారి కుటుంబ సభ్యులకు ఆదరణ కలుగజేయాలని ఆకాక్షించారు.ఈ కార్యక్రమంలో అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు



**నందికొట్కూరు,ఫిబ్రవరి 20,ప్రభాతవార్త:** ఛత్రపతి శివాజీ మహారాజ్ 393 జయంతి వేడుకలను శివాజీ హిందూ ధర్మసేన వ్యవస్థాపకులు గూడూరు శివారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సోమవారం పట్టణ సమీపంలోని జమ్మిచెట్టు నుండి శోభ యాత్రను ప్రారంభించి కొత్తబస్టాండు, పాతబస్టాండ్ పటేల్ సెంటర్ ర్యాలీ చేశారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతు శివాజీ అతి చిన్న వస్సులోనే యుద్దాలలో పాల్గొని మొదటి యుద్దంలోనే విజయాలు సాధించి మరాఠా సామ్రాజ్య స్థాపన చేయటమే లక్ష్యంగా ముందుకు సాగారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రామయ్యచారి, రాఘవేంద్ర, విజ్జి, శివనాగ్య, వంశీకృష్ణ, నరేంద్రకుమార్, యశ్వంత్ తదితరుల పాల్గొన్నారు.

## ఉపాధి కూలీలకు పనిదినాలు కల్పించాలి

**పత్తికొండ,ఫిబ్రవరి20,ప్రభాతవార్త:** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా పనిచేస్తున్న కూలీలకు 200 రోజుల పనిదినాలు కల్పించాలని వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్ష,కార్యదర్శులు బొజ్జులు,నరసన్నలు డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధి హామీలో పనిచేస్తున్న కూలీలకు ప్రభుత్వం 100 రోజులు పనులు కల్పించింది కాని సరిపోవడంలేదని ఈ పనిదినాలను 200 రోజులకు పెంచాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.తక్షణమే ఉపాధిహామీ పనులను కల్పించి కూలీలకు రోజుకు రూ.600లు ఇవ్వాలని వారు కోరారు.అనంతరం తహసీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఈరన్న,రషీద్,తిరుపాల్, లక్ష్మన్న,రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



## ఓంకారంలో ఉచిత వైద్యశిబిరం



**బండిఆత్మకూరు, ఫిబ్రవరి 20, ప్రభాతవార్తః** మహాశివరాత్రి పురష్కరించుకొని స్థానిక నారాయణపురం ప్రభుత్వాసుపత్రి వైద్యులు డా.కిరణ్‌కుమార్ అధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేశారు. రోగులకు పలురకాల పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. ఆలయ అవరణలో గత మూడు రోజుల నుంచి వైద్యశిబిరాన్ని నిర్వహిస్తున్నామని వారు తెలిపారు. కిరణ్‌కుమార్ ఎంపిహెచ్ఎ, ఎంఎల్‌హెచ్‌పిలు వెంకటలక్ష్మీ, నాగవేణి, విహెచ్ఎస్‌లు వీరమ్మ, ఈశ్వరమ్మ, ఎఎన్ఓ ముబినా, ఆశావర్కర్లు సువర్ణమ్మ, మౌలాలమ్మ, పార్వతమ్మలు పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి కబడ్డీ విజేతగా ఓర్వకల్లు జట్టు

**బేతంచెర్ల,ఫిబ్రవరి20,ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఎంబాయి గ్రామంలో కొలువైన శ్రీ నీలకంఠేశ్వర,భోగేశ్వరస్వామి మహాశివరాత్రి ఉత్స వాలలో భాగంగా నిర్వహించిన జిల్లాస్థాయి కబడ్డీ పోటీల్లో ఓర్వకల్లు మండల జట్లు ప్రథమ,ద్వితీయ స్థానాన్ని సోమవారం కైవసం చేసుకున్నాయి.ఈ పోటీల్లో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన జట్లు విజయం కోసం హోరాహోరీగా తలపడ్డాయి.చివరకు ఓర్వకల్లు మండలం కొంతలపాడుకు చెందిన కబడ్డీ జట్టు మొదటిస్థానాన్ని కైవసం చేసుకుని రూ.10వేలు నగదును అందుకుంది.అదే మండలానికి చెందిన గుట్టపాడు జట్టు రెండవ స్థానంలో నిలిచి రూ.8వేలు,ఎంబాయి జట్టు మూడవ స్థానంలో నిలిచి రూ.6వేలు,సిమెంట్‌నగర్ జట్టు నాల్గవ స్థానంలో నిలిచి రూ.4వేలు దక్కించుకున్నాయి.విజేతలకు నిర్వాహకులు బహుమతులు ప్రదానం చేయడం జరిగింది.ఉత్స వాల్లో భాగంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## ఎమ్మెల్సీ కానున్న ఆదోనివాసి

### - ముఖ్యమంత్రిని కలిసి కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్సీ అభ్యర్థి డా.మధుసూదన్



సీఎం జగన్‌మోహన్‌రెడ్డితో ఎమ్మెల్సీ అభ్యర్థి మధుసూదన్

**ఆదోనిలీగల్, ఫిబ్రవరి20, ప్రభాతవార్త ;** రాష్ట్రవ్యాప్తంగా 18 మంది ఎమ్మెల్సీ అభ్యర్థులను వైసీపీ అధిష్టానం ప్రకటించింది.. వివిధ కోటాల్లో ప్రకటించిన అభ్యర్థుల్లో ఆదోని పట్టణానికి చెందిన డా.మధుసూదన్‌ను స్థానిక సంస్థల కోటాలో ఎమ్మెల్సీ అభ్యర్థిగా వైసీపీ అధిష్టానం ఖరారు చేసింది. డా.మధుసూదన్‌ను ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఎంపిక చేయడం పట్ల నియోజకవర్గ వైసీపీ నాయకులు, బీసీ సంఘం నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఆదోని ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి ఎమ్మెల్సీ అభ్యర్థి డా.మధుసూదన్‌ను అభినందించారు. పార్టీ అధిష్టానం మంచి నాయకత్వ లక్షణాలు కలిగిన నాయకుడినే ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఎంపిక చేయడం సంతోషంగా ఉందన్నారు. ప్రజల ఆశీస్సులు మధుసూదన్‌కు ఎల్లప్పుడూ ఉంటాయని చెప్పారు. ప్రజాసేవలో మధుసూదన్ ముందుకెళ్తారని చెప్పారు.

## జర్నలిస్టుల ఆధ్వర్యంలో బ్రహ్మగుండానికి ఉచితబస్సు ఏర్పాటు

### -రథోత్సవానికి వెళ్లే భక్తులకు 6 బస్సులు,ఆటోలు ఏర్పాటు..




**వెల్దుర్తి, ఫిబ్రవరి20,ప్రభాతవార్త :** వెల్దుర్తి మండల జర్నలిస్టుల ఆధ్వర్యంలో శివరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని సోమవారం వెల్దుర్తి నుంచి బ్రహ్మగుండానికి వెళ్లే భక్తులకై ఉచితబస్సును ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన వెల్దుర్తి ఎస్సై చంద్రశేఖర్‌రెడ్డి ఉచితబస్సును ప్రారంభించి సేవా కార్యక్రమాలు చేస్తున్న జర్నలిస్టులను ఆయన అభినందించారు. అదేవిధంగా కిరాణమర్చంట్స్ అసోసియేషన్, ఫెర్టిలైజర్స్ అసోసియేషన్, కానిస్టేబుల్ బత్తిన లోకేష్ వారి తండ్రి బత్తినమల్లయ్య జ్ఞాపకార్థం 2 బస్సులను ఎస్సై చేతుల మీదుగా ప్రారంభించారు. వెల్దుర్తి ఎంపిపి బొమ్మన సరళమ్మ, బొమ్మనరవిరెడ్డిలు ఒక బస్సును ఏర్పాటుచేశారు. గ్రామానికి చెందిన ఆర్యవైశ్యులు కోట్రాభాస్కర్‌శెట్టి, కోట్రాచంద్రకాంత్‌లు దాదాపు 15 ఉచిత ఆటోలను వెల్దుర్తి నుంచి బ్రహ్మగుండానికి వెళ్లే భక్తులకై ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు, జర్నలిస్టుల సంఘం నాయకులు మారెన్న, హనుమంతు, చంద్రశేఖర్‌రావు, తాజ్‌బాబా, సుదర్శన్‌రెడ్డి, ఈశ్వరయ్య, అవీఎర్, రాజశేఖర్, నరేష్, మధు, దస్తు, అశోక్, చిన్న, వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

## రాయలసీమ ఎడారి కాకముందే అప్పర్‌భద్ర ప్రాజెక్టు నిర్మాణాన్ని అడ్డుకోండి

**నంద్యాల టెక్కె, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:** రాయలసీమ ఎడారి కాకముందే కర్నాటక రాష్ట్రంలోని భద్రావతి నదిపై నిర్మిస్తున్న అప్పర్‌భద్ర ప్రాజెక్టు నిర్మాణాన్ని అడ్డుకోవాలని రాయలసీమ స్టీరింగ్ కమిటీ నంద్యాల జిల్లా నాయకులు ఎంవి రమణారెడ్డి, గోపాల్‌యాదవ్, గాలి రవిరాజ్, శ్రీలక్ష్మిలు డిమాండ్ చేశారు. నంద్యాల పట్టణంలోని శంకరాస్ డిగ్రీ కళాశాలలో నందకుమార్ యాదవ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో వారుమాట్లాడుతూ రాయలసీమకు కేటాయించిన నికర జలాలకు అరకొర నిధులు కేటాయిస్తు నిర్మాణంలో వున్న ప్రాజెక్టులు దశాబ్దాలుగా పూర్తిచేయకుండా ప్రభుత్వం పాలకులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. నిర్మాణాలు చేపట్టకపోవడం వల్ల నికర జలాలు వాడుకోలేని దుస్థితి ఏర్పడిందన్నారు. తుంగభద్రలో ఏడాదికి సగటున 143 టిఎంసిల నీరు సుంకేసుల ఆనకట్టను దాటి కృష్ణానదిలో కలవడం వల్ల కృష్ణానదికి ఉపనదులైన 500 టిఎంసిలకు పైగా నీరు కృష్ణానది గుండా సముద్రంలో కలుస్తుందన్నారు. శ్రీశైలం ప్రాజెక్టు పూర్తిగా నిండినప్పటికి రాయలసీమకు సాగునీటికి సగభాగం మాత్రమే లభిస్తుందని తుంగభద్రలో పూడికతీయకపోవడం, కర్నాటక రైతుల జలచౌర్యంతో హెచ్ఎల్సీసి, ఎల్ఎల్‌సి ఆయకట్టుకు పూర్తిగ నీరురాకపోగ రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. ఇప్పటికైనా రాయలసీమ వాసులంతా పార్టీలకతీతంగా ఒక్కటై రాయలసీమ స్టీరింగ్ కమిటీ అధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి అధ్యక్షతన ఈనెల 25న ఆర్డీఎస్ నుంచి అదోని వరకు జరిగే రాయలసీమ రైతు ప్రజా పాదయాత్ర, 28న అధోనిలో జరిగే రాయలసీమ ప్రజాప్రదర్శన విజయవంతం చేయాలని కోరారు. ఈసమావేశంలో కమిటీ సభ్యులు శివప్రసాద్‌రెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, నరసింహాయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి జరుగుతుంది



**నందికొట్కూరు, ఫిబ్రవరి 20,ప్రభాతవార్త:** సి.యం.జగన్‌మోహన్‌రెడ్డి వల్ల రాష్ట్రంలో అభివృద్ధి పూర్తిగా స్థంభించి 30 ఏళ్ళ వెనక్కి పోయిందని తరిగి రాష్ట్రాభివృద్ధి జరగాలంటే మాజీ మఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తోనే సాధ్యమవుతుందని టి.డి.పి.నాయకులు అన్నారు. సోమవారం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి కాకరవాడ చిన్న వెంకటస్వామి ఆధ్వర్యంలో 25వ వార్డులో ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతు సి.యం.జగన్‌మోహన్‌రెడ్డి అన్ని వ్యవస్థలను నిర్వీర్యం చేశారని, దీంతో నిరుద్యోగ సమస్య, నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటాయని సామాన మానవుడు జీవించలేని పరిస్థితులు నెల కొన్నాయని 2024లో టి.డి.పి. అధికారం చేపడుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐటిడిపి అధ్యక్షులు ముర్తుజావలి, లీగల్‌సెల్ అధ్యక్షులు జాకీర్‌హుశ్శేన్, మాజీ కౌన్సిలర్ సత్తారుమియ్య, తెలుగు యువత నాయకులు మద్దిలేటి, ముత్తు, కళాకర్, హారికృష్ణగౌడ్, ఈశ్వర్‌యాదవ్ పాల్గొన్నారు.

## విద్యాత్‌షాక్ జరిగిన స్థలం పరిశీలించిన విజిలెన్స్‌అధికారి ప్రవీణ్‌కుమార్‌రెడ్డి

**పగిడ్యాల, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త :** పగిడ్యాల మండలం లక్ష్మాపురం అంచ వద్ద ఉన్న ఎల్లమ్మ అలయం వద్ద కుమ్మరి వెంకటరమణ నివాసం వుంటున్నారు. శివ తల్లిదండ్రులు హైదరాబాద్‌లో పనిచేసుకుని జీవనం సాగిస్తున్నందున శివ పెదనాన్న వెంకటరమణ వద్ద వుంటూ వారికి చేదోడువాదోడుగా ఉన్నారు. అయితే ఈ నెల 17వతేది సాయంత్రం 6గంటల సమయంలో 33కేవి విద్యుత్ లైన్ ఉన్న విషయం గమనించకుండా మునగచెట్టు ఎక్కి మునగకాయలు తెంచుతున్న నేపథ్యంలో విద్యుత్ షాక్‌కు గురైన కుమ్మరి శివ (22) మృతి చెందాడు. నందికొట్కూరు అసుపత్రికి తరలించగా మృతి చెదినట్లు వైద్యులు నిర్ధారించారు. ప్రభుత్వ అసుపత్రిలో పోస్టుమార్టం నిర్వహించిన ముచ్చుమర్రి ఎస్ఐ నాగార్జున కేసునమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈనేపథ్యంలో విజిలెన్స్ అధికారి ప్రవీణ్‌కుమార్‌రెడ్డి సిబ్బంది సోమవారం సంఘటనా స్థలం పరిశీలించి మృతి చెందిన బాధిత కుటుంబసభ్యులను విచారించారు. ఏలా మృతి చెందాడనీ సంఘటన ఎలా జరిగిందనీ అరాతీశారు. విజిలెన్స్ అధికారి ప్రవీణ్‌కుమార్‌రెడ్డి సమాచారం సేకరించారు. అయన వెంట ట్రాన్స్‌కో ఎఈ క్రాంతికుమార్, విజిలెన్స్ సిబ్బంది, ట్రాన్స్‌కో సిబ్బంది పాల్గొన్నారు.

# కన్నులపండుగగా బ్రహ్మగుండేశ్వరుని రథోత్సవం

### - భక్తులతో కిటకిటలాడిన బ్రహ్మగుండం...
### - నేడు వసంతోత్సవం,బండలాగుడు పోటీలు...



రథోత్సవంలో పాల్గొన్న మాజీ ఎంపిపి బొమ్మనదశరథరామిరెడ్డి,బ్రహ్మగుండం ఛైర్మెన్ బొమ్మనపెద్దిరెడ్డి,బొమ్మనరవిరెడ్డి ఫైల్ ఫోటో



బ్రహ్మగుండంలో బ్రహ్మేశ్వరస్వామి రథం లాగుతున్న భక్తులు ఫైల్ ఫోటో

**వెల్దుర్తి, ఫిబ్రవరి20, ప్రభాతవార్త :** వెల్దుర్తి పట్టణానికి 4 కిలోమీటర్ల దూరంలో వెలసిన బ్రహ్మగుండపుణ్యక్షేత్రంలో శివరాత్రి ఉత్సవాల్లో భాగంగా బ్రహ్మగుండం దేవస్థానం ఛైర్మెన్ బొమ్మనపెద్దిరెడ్డి, ఆలయ ఇఓ టి.హనుమంతరావుల ఆధ్వర్యంలో శ్రీకామేశ్వరిదేవి సహిత బ్రహేశ్వరస్వామి రథోత్సవం సోమవారం సాయంత్రం అశేషభక్త జనుల నడుమ కన్నులపండుగగా సాగింది. శ్రీ బ్రహ్మేశ్వరస్వామి, గంగాదేవి అమ్మవార్ల ఉత్సవమూర్తులకు ప్రత్యేకపూజలు జరిపించారు. రథం చుట్టూ ఉత్సవమూర్తుల ప్రదక్షిణలు చేయించి రథంపై కూర్చొబెట్టారు. వేదపండితులు, అర్చకులు యార్లపాటి శ్రీధర్‌శర్మ, శివ, నాగరాజుల మంత్రోచ్ఛరణల మధ్య అశేషజనవాహిని, శివభక్తుల హరహరమహాదేవ నామస్మరణతో బ్రహేశ్వరుని రథం ముందుకు కదిలింది. ఈ కార్యక్రమంలో ముందుగా గ్రామపెద్దలు మాజీ ఎంపిపి బొమ్మనదశరథరామిరెడ్డి, బ్రహ్మగుండం మాజీ ఛైర్మెన్ బొమ్మనసుబ్బారెడ్డి, ఆలయ ఛైర్మెన్ బొమ్మనపెద్దిరెడ్డి, మండల వైకాపా కన్వీనర్ బొమ్మనరవిరెడ్డి, జడ్పీటిసి దాదిపోగు సుంకన్న, వైకాపా నాయకులు రథానికి పూజలు చేశారు. అనంతరం వేదపండితులు హారతి ఇచ్చిన తరువాత రథం కదిలించారు. రథం ముందు నందికోలాసేవ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, వైకాపా నాయకులు బొమ్మన రఘురెడ్డి, వెంకట నాయుడు, అనిల్‌రెడ్డి, జి.యస్.ఆరిఫ్ ఆలయ ఆయకట్లు పాపయ్యఆచారి, జయన్న, యల్లయ్య, మహేష్, సుబ్బరాయుడు నాయకులు, ఆలయ సిబ్బంది మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు. వెల్దుర్తి సిఐ యుగంధర్ ఆధ్వర్యంలో వెల్దుర్తి ఎస్సై చంద్రశేఖర్‌రెడ్డిలతో పాటు పోలీసు సిబ్బంది ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు చర్యలు చేపట్టారు.

**నేడు వసంతోత్సం.. :** శివరాత్రి ఉత్సవాల సందర్భంగా మంగళవారం ఆలయ ప్రాంగణంలో వసంతోత్సవం, రాత్రి గ్రామపురవీధుల్లో గ్రామోత్సవం నిర్వహిస్తున్నట్లు ఆలయ ఛైర్మెన్, ఇఓలు తెలిపారు. ఈ ఉత్సవాలకు గ్రామపెద్దలు, ఆయకట్లవారు హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.

**నేడు బ్రహ్మగుండంలో అంతరాష్ట్రస్థాయి రైతు సంబరాలు :** ఫిబ్రవరి21న మంగళవారం బ్రహ్మగుండం పుణ్యక్షేత్రంలో శ్రీ కామేశ్వరిదేవిసహిత బ్రహ్మేశ్వరస్వామి బ్రహోత్సవాలు పురస్కరించుకొని అంతరాష్ట్ర స్థాయి రైతు సంబరాలు ఒంగోలు జాతి ఎద్దుల బలప్రదర్శన నిర్వహిస్తున్నామని ఆలయ ఛైర్మెన్ బొమ్మనపెద్దిరెడ్డి తెలిపారు. సీనియర్ క్యాటగిరి విభాగం పోటీలలో విజేతలకు మొదటిబహుమతి రూ.50వేలు(దాత మండల వైకాపా కన్వీనర్ బొమ్మనరవిరెడ్డి), రెండోబహుమతి రూ.40వేలు (దాత కోకిల గోల్డెన్ వెంచర్, వెల్దుర్తి), మూడోబహుమతి రూ.30వేలు(దాత మనోహర్, రామక్రిష్ణారెడ్డి, (మేఘన జీన్స్, మహేశ్వరహోటల్), నాలుగవ బహుమతి రూ.20వేలు(బొంబాయి బాష, వెంకటేశ్వర్లు), ఐదవ బహుమతి రూ.10వేలు(దాత రాఘవేంద్ర ట్రేడర్స్, సీడ్స్) దాతలుగా ఉన్నారన్నారు. ఈ పోటీలకు ఓమేంద్ర సోదరులు రూ.20వేలు కన్సోలేషన్ బహుమతులు ఇవ్వనున్నారన్నారు. విజేతలకు దాతల చేతుల మీదుగా నగదు బహుమతులు ఇవ్వనున్నామన్నారు. ఈ పోటీలను ప్రారంభించేందుకు పత్తికొండ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి, రాష్ట్ర వైకాపా కార్యదర్శి చెరుకులపాడు ప్రదీప్‌కుమార్‌రెడ్డి, మండల వైకాపా కన్వీనర్ బొమ్మనరవిరెడ్డి ముఖ్యఅతిథులుగా హాజరవుతున్నారన్నారు. పోటీల రోజున ఉదయం 6 గంటలలోపే రూ.500లు ప్రవేశ రుసుము చెల్లించి పేర్లు నమోదు చేసుకొనవలెనన్నారు. రైతుసంబరాలకు వచ్చే వారికి రైతుసోదరులకు ఉచిత అన్నదానం ఏర్పాటుచేస్తున్నారన్నారు. ఈ పోటీలకు వాఖ్యతగా నరసింహారెడ్డి వ్యవహరిస్తారన్నారు. పోటీలలో పాల్గొనే వారు 9703674555(అనిల్‌రెడ్డి), 7981014106(వడ్ల యల్లయ్య), 9912166343(కె.నాగిరెడ్డి)లను సంప్రదించాలని ఆలయ ఛైర్మెన్ అన్నారు.



# రెచ్చి పోతున్న.. రేషన్ మాఫియా

### విచ్చల విడి తనానికి కారణము ఏమిటి?
### పట్టపగలే రేషన్ కొంటాం రేషన్ కొంటామంటు
### వీదుల వెంట మైకు పెట్టుకుని వ్యాపారము
### అందరు చూస్తుండగనే అటోల్లో రవాణా
### పట్టించుకోనందుకు - ఎవరి వాటా వారికటా?

**కోవెలకుంట్ల, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేదల కోసం అందించే రేషన్ బియ్యము యద్దేచ్ఛగా అక్రమంగా తరలిస్తున్నారు. అక్రమ రవాణాను నివారించాలిన అదికారులు నిమ్మకు నీరెత్తి చూసి చూడనట్లుగా వ్యవహరించడము వారికి వ్యాపారాని అడ్డు అదును లేకుండా పోయింది. పట్టపగలలే అందరు చూస్తుండగా తమ వ్యాపారము సాగిస్తున్నారు. రేషన్ పంపిణీ సమయంలో వచ్చిందంటే సరి అంటే నెల మొదటి వారామంతా బియ్యం, కొంటాం, బియ్యం కొంటామంటు టివియస్ బండ్ల మీద మైకులు పెట్టుకుని మరీ తిరుగుతున్నారు. రేషన్ బియ్యం మాఫీ ఎంత వరకు వచ్చిందంటే ఇది ఒక మాఫియాగా మారిందని చెప్పాలి, కొని దశాబ్దాలుగా ఈ వ్యాపారము కొనసాగుతున్నా అది చాలా గుట్టు చప్పుడుగా సాగెది కాని ఇటీవల యద్దేశ్చగా రవాణా సాగుతుంది. ముఖ్యంగా గ్రామాలు మొదలు కుని జిల్లా కేంద్రాల్లో, మండల కేంద్రాలు కూడా ఈ రవాణా సాగుతున్నా నివారించడానికి ఎవరు ముందుకు రావడము లేదనే విమర్శలున్నాయి. దీనికి తోడు రెండు సంవత్సరాలు కరోన పేరుతో కేంద్రము ఉచితము రేషన్ సరఫరా చేయడము వారికి అదనపు అదాయము చేరునట్లు అయింది. నంద్యాల జిల్లా కేంద్రములో అంద మంది జిల్లా స్థాయి అదికారులున్నా కూడా వీది వీదిన రేషన్ మాఫియా తమ కార్యకలాపాలు సాగిస్తున్నారంటే దీనికి వెనుక ఎవరి హస్తం ఉంది అనే అనుమానాలు ఉన్నాయి. అలాగే కోవెలకుంట్ల బనగానపల్లె పట్టణాల్లో ఈబియ్యం వ్యాపారులు యద్దేశ్యగా సాగిస్తున్నారు. ముఖ్యంగా బనగానపల్లె నియోజక వర్గంలో కొత్తపేట, బనగానపల్లె, గుల్లదుర్తి, అలాగే కోవెలకుంట్లలోని బసిరెడ్డి బావి వీదిలో ఒక ఇంట్లో ఈరేషన్ నిల్వలు చేసుకుని అక్కడి నుండి ఇతర రాష్ట్రాలకు తరలిస్తున్నారనే అరోపనలు ఉన్నాయి. పోరపాటు అ స్థలము విజిలెన్సు అదికారులుకు తెలిస్తే చాలు వెంటనే మకాం మార్చుతున్నారనే వాదనలు ఉన్నాయి. అలాగే గుల్లదుర్తి కేంద్రములగా ఇతర రాష్ట్రాలకు రేషన్ బియ్యము తరలిస్తున్నారనే విశ్వనీయ సమాచారము. గతంలో బియ్యం మాఫియా లీడరు ఒకరు అక్కడి నుండి మాకాం మార్చారటా? అయితే అదినుండి అయనతో పాటు చేసిన కొందరు మాత్రమే అక్కడే ఉంటు తమ అక్రమ వ్యాపారము సాగిస్తున్నారనే అరోపనులు ఉన్నాయి. కోవెలకుంట్ల, గుల్లదుర్తి, కొత్తపేట. బనగానపల్లె అక్రమ బియ్యము వ్యాపారాలుకు స్థావరాలుగా మారయని అదికారులకు తెలుసు కాని వారు పట్టుకోరు. పక్కా సమాచారము వస్తే విజిలెన్సు అదికారులు పట్టుకుంటే కూడా పట్టుకున్నారా? మాకు తెలియదే అంటు దాటవేయడము అదికారులు స్థానిక అదికారులు పని అయింది. వీదుల వెంట తిరుగుతూబియ్యంసేకరిస్తున వారు భయపడితే మీకు భయమేలా; వారితో మేము మాట్లాడుతుకుంటాము.. మీరు జంకకుండా తీసుకుని రండి అంటు వారికి మాఫియా లీడర్లు భరోసా కలిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం కల్పిస్తు పథకాలు వారి పాలిట వరముగా మారాయి. ప్రతి నెల కేంద్రము రేషన్ కార్డుతో పాటు కరోనా పేరుతో ఇచ్చే ఉచిత బియ్యము వీరి పాలిట కల్పవృక్షంగా మారింది. రెక్కాడితే డొక్కాడని పేద జీవులు ఒక్క రూపాయ కిలో కొన్న బియ్యానికి అదనము మరో 10రూపాయాలు వస్తే ఎందుకు మాపియాకు రేషన్ విక్రయించరు. ఇక్కడ తీసుకున్న అక్రమ బియ్యం తిరిగటి యాదావిదిగా మన ఇల్లకే చేరుతుందనే విషయాలు అమాయక జనానికి తెలియదు. వీరు సేకరించుకుని వెల్లిన బియ్యంను పెద్ద పెద్ద మిషన్‌ల్లో వేసి లావుగా ఉన్న వాటిని సన్నగా చేసి తిరిగి మనకు విక్రయిస్తున్నారు. అలా కాక పోతే కర్నూలు సోనా, నంద్యాల సోనా లాంటి బియ్యంలో కల్తీ కలిపి కోట్లు సంపాదిస్తున్నారు అనే వాదన వినిపిస్తుంది. గత ఏడాది జిల్లాలు విడిపోక మునుపు నూతనంగా జిల్లాకు వచ్చిన యస్‌పిని కలువడానికి మాఫియా లీడరు వెల్లగా అక్కడ అతని జాతకము తెలుసుకున్న అయన అతను ఇంటికి చేరే లోపే అదుపులోకి తీసుకోమని అదేశాలు జారీ చేయగా అక్కడ స్థానికంగా ఉన్న పోలీసు అదికారి అతనిని వెంటనే అదుపులోకి తీసుకున్న సంఘటన అప్పట్లో సంచలనము కలిగింది. ఈ వ్యాపారులను విజిలెన్సు అదికారులు పట్టుకున్న శిక్షలు పడటము లేదు. కోర్టులు రిమాండుకు చెప్పిన రెండు మూడు రోజుల్లో బెయిల్‌పై వస్తున్నారు తిరిగి వారి పని వారు చేసుకుంటున్నారనే వాదనలు వినిపిస్తున్నాయి. అయితే అ యస్‌పి ఇప్పుడు లేదు ఒక్క నియోజక వర్గంలోనే కాదు జిల్లా కేంద్రములో వీది వీదిన ఇలాంటి అక్రమ రేషన్ మాఫియా దందా జరుగుతునే ఉంది. మరి దీనికి కళ్లెం వేసేవారు లేరా?



## చేనేత వస్తువులు మనజాతి సంపద

**నంద్యాల విద్య, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:** చేనేత వస్తువులుగ్రామీణ ప్రాంతాల నుంచి ఉత్తత్తి అవుతాయని ఇవి మనజాతి సంపదగా గుర్తింపు పొందాయని వక్తలు అభిప్రాయపడ్డారు. ఆంధ్ర ప్రదేశ్ చేనేత జౌళిశాఖ కమిషనర్ అధ్వర్యంలో నంద్యాల పట్టణంలో జె కె ఫంక్షన్ హాల్ నందు సోమవారం చేనేత వస్తు ప్రదర్శనశాలను ప్రారంభించారు. ఈనెల 25వ తేది వరకు జిల్లా చేనేత వస్తు ప్రదర్శన కార్యక్రమం చేపట్టనున్నట్లు చేనేత జౌళిశాఖ సహాయ సంచాలకులు హారికృష్ణ తెలిపారు. మున్సిపల్ కమిషనర్ చింతా రవిచంద్రారెడ్డి మాట్లాడుతూ ఈప్రదర్శన యందు రాష్ట్రంలో ప్రఖ్యాతి గాంచిన వివిధ జిల్లాల చేనేత, పట్టు వస్త్రాలతో పాటు కాటన్, మెర్సిడైజ్, పట్టు టై, ట్రైపట్టు చీరెలు, సికో చీరెలు, మాధవరం, వెంకటగిరి కాటన్ చీరెలు , గద్వాల, ధర్మవరం, ఉప్పాడ, పోచంపల్లి పట్టుచీరెలు, మంగళగిరి డ్రస్ మెటీరియల్, జేర్రీ పట్టు చీరెలు, కళంకార వస్త్రాలు, పోచంపల్లి పట్టుచీరెలు, ఎమ్మిగనూరు బెడ్‌షిట్‌లు, లుంగులు, పిల్లోస్, దివాన్‌షిట్స్, డ్రస్ మెటిరియల్ వంటి ఎన్నో అందుబాటులో ఉంటాయి. రాష్ట్ర నలుమూలల నుంచి 25 నుంచి 30 చేనేత సహకార సంఘాల ఉత్పత్తిదారులు పాల్గొననున్నారు. నంద్యాల మరియు పరిసర ప్రాంత ప్రజలు చేనేత ప్రియులు ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకొని చేనేత ఉత్పత్తులను కొనుగోలుచేసి చేనేత వస్త్రాలను ధరించి చేనేత కార్మికులకు చేయూత ఇవ్వాల్సిందిగా సహాయ సంచాలకులు హారికృష్ణ కోరారు.

## బాధిత కుటుంబానికి 50లక్షలు అర్థిక సహాయం చేయాలి

**పగిడ్యాల, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త :** పగిడ్యాల మండలం లక్ష్మాపురం అంచవద్ద ఈనెల 17వతేదీ సాయంత్రం 6గంటలకు విద్యుత్‌షాక్‌కు గురయి మృతి చెందిన కుమ్మరి శివ బాధిత కుటుంబానికి రూ. 50లక్షలు అర్థిక సహాయం చేయాలనీ బీసీ సంక్షేమ సంఘం నంద్యాల జిల్లా అధ్యక్షుడు గురుమూర్తి డిమాండ్ చేశారు. సోమవారం అయన లక్ష్మాపురం అంచవద్ద విలేకరులతో మాట్లాడుతూ రెక్కాడితేగాని డొక్కనిండని నిరుపేదలు శివ తల్లిదండ్రులు హైదరాబాదులో పనిచేసుకుంటూ జీవనసంసాగిస్తున్నారు. అంచవద్ద శివపెద్దనాన్న వద్ద పెట్టి వెళ్లారు. వారి కుటుంబానికి చేదోడువాదోడుగా వున్నారు. అయితే ఇంటి సమీపంలో విద్యుత్ 33కేవి తీగలు ఏపుగా పెరిగాయి వాటిని ట్రాన్స్‌కో సిబ్బంది చెప్పినా తొలగించలేదనీ, అందువల్ల మునకచెట్టుఎక్కి కాయలు కోస్తున్ననేపథ్యంలో విద్యుత్‌షాక్‌నకు గురై శివమృతి చెందాడనీ అన్నారు. మృతికి ట్రాన్స్‌కో శాఖ సిబ్బంది కారణమనీ అన్నారు. చేతికి వచ్చిన కుమారుడు మృతి చెందడంతో బాధిత కుటుంబము దిగ్భ్రాంతికి గురిఅయ్యారనీ, కావున ప్రభుత్వం స్పందించి మృతి చెందిన బాధిత కుటుంబానికి రూ. 50లక్షలు అర్థికసహాయంచేసి అదుకోవాలనీ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు గురుమూర్తి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## 'భూ పంపిణీ అడ్డుకుంటే తీవ్ర పరిణామాలు..'




**కొలిమిగుండ్ల, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త :** పేద ప్రజలకు భూమి హక్కు కల్పించి అండగా నిలవాలని ప్రభుత్వం భావిస్తుంటే ప్రతిపక్ష మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధనరెడ్డి దాన్ని అడ్డుకోవడం తీవ్ర బాధాకరమని, భూపంపిణీ అడ్డుకుంటే పేదల కడుపు కాలుతుందని తద్వారా తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని ఎమ్మార్పీస్ నాయకులు నాగేశ్వరరావు హెచ్చరించారు. సోమవారం మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధనరెడ్డి భూ పంపిణీకి వ్యతిరేకంగా కోర్టుకు వెళ్లడాన్ని నిరసిస్తూ బడుగు బలహీన వర్గాలకు చెందిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారటీ నేతల ఆధ్వర్యంలో ప్రజలు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. స్థానిక ఉన్నతపాఠశాల నుండి పోలీస్‌స్టేషన్, అర్‌టిసి బస్టాండు, ఏస్సీ కాలనీ మీదుగా తహశీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తూ, బీసీ జనార్ధనరెడ్డి తక్షణమే తన ఆలోచనను విరమించుకోవాలని డిమాండ్ చేశారు. లేదంటే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని, అవసరమైతే భూపంపిణీ అడ్డుకునే వారి ఇళ్లను ముట్టడించడానికి కూడా వెనుకాడమని హెచ్చరించారు. కార్పోరేట్ వ్యవస్థకు వేల ఎకరాలు కట్టబెడుతుంటే పట్టించుకోని నాయకులు పేదలకు ఎకరం భూమి ఇస్తే ఎందుకు అడ్డుకుంటున్నారని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో వాల్మికి సంఘం నాయకులు నరసింహుడు, సోమయ్య, వివిధ గ్రామాలకు చెందిన బడుగు బలహీన వర్గాల నాయకులు, కుల సంఘాల నాయకులు, వివిధ వర్గాల ప్రజలు పాల్గొన్నారు.

## పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డికి ఎమ్మార్పీఎస్ మద్దతు

**కర్నూలు న్యూసిటి, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:** రాయలసీమ మాదిగ దండోరా కార్యాలయం ఎల్‌బి నగర్ నందు రాయలసీమ మాదిగ దండోరా ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈసమావేశానికి రాయలసీమ మాదిగ దండోర వ్యవస్థాపకులు అనంతరత్నం మాదిగ, ఎపీఎమార్పీఎస్ జిల్లా అధ్యక్షులు రామాంజనేయులుమాదిగ, బిసి నాయకులు తెలుగు గేరి శ్రీనివాసులు, బైరాపురం రాజు మాదిగ, రాముమాదిగ, రాజేష్ మాదిగ, చంద్రపాల్ మాదిగ, చిన్న మాదిగ, కుమార్ మాదిగ తదితరులు పాల్గొన్నారు. సమావేశాన్ని ఉద్దేశించి రాయలసీమ మాదిగ దండోర వ్యవస్థాపకులు అనంతరత్నం మాదిగ మాట్లాడుతూ రాష్ట్రం అభివృద్ధి చెందాలన్న, బాగుపడాలన్నా, దళితుల మనుగడ అత్మగౌరవం నిలబడాలన్న తెలుగుదేశం పార్టీ పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డిని గెలిపించుకోక తప్పదని కర్నూలు, కడప, అనంతపురం జిల్లాల ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ కులాల పట్టభద్రులు ప్రతిఒక్కరు భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డికి ఓటు వేసి వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు. గతంలో తెలుగుదేశం పార్టీ ఎస్సీ, ఎస్టీ, బిసి మైనార్టీల కొరకు ఎన్నో సంక్షేమ పథకాలు విద్యా, ఉద్యోగ, ఉపాధి రంగాల నందు అభివృద్ధి చేశారన్నారు. ఈముఖ్యమంత్రి ఎస్సీ, ఎస్టీ, బిసి మైనార్టీ విద్య, ఉద్యోగ, సంక్షేమ పథకాలు రద్దుచేసి పేదవారిగా ఉన్న వారిని ఇంకా నిరుపేదలుగా మారుస్తున్నారన్నారు. దళితులపై దాడులు దళిత మహిళలపై మాన భంగాలు, దళితుల భూములు కబ్జాలు జరుగుతున్నాయన్నారు. వీటన్నింటిని దృష్టిలో పెట్టుకొని భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డిని గెలింపించాలని ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీలను ఆయన కోరారు.

